| | | |
|---|---|---|
| 7. | రూ. 10,000-00 | శ్రీ టి.యల్. ప్రసాద్ గారు, హైదరాబాద్, వీరి భార్య కీ॥శే॥ శ్రీమతి టి. నిర్మల గారి శ్రద్ధాంజలి నిమిత్తం ఆశ్రమములో ఒకరోజు (28.8.17) భోజనములు నిమిత్తం |
| 8. | రూ. 5,000-00 | శ్రీమతి మంతా సత్యవతి గారు, హైదరాబాద్, వీరి ఆయురారోగ్యభాగ్యములు కోరుతూ అక్షయ తిథి రోజున గోసేవ నిమిత్తం |
| 9. | రూ. 20,000-00 | లక్ష్మీ మహాదేవన్ గారు, ఆనందాశ్రమము |
| 10. | రూ. 1,000-00 | శ్రీ ప్రభుదాస్ ఉప్పాడ గారు |
| 11. | రూ. 10,000-00 | లక్ష్మీమహాదేవన్ గారు, కన్‌హన్‌ఘడ్, ఆనందాశ్రమము, కేరళ |
| 12. | రూ. 5,000-00 | శ్రీ ఎస్. శేఖర్ గారు, S/o. ఎస్. నాగేశ్వరరావు గారు, హైదరాబాద్ వీరి చెల్లెలు కీ॥శే॥ ఎస్. పద్మజ గారి పుట్టినరోజు జ్ఞాపకార్థం (8.9.2017) అన్నదానం |
| 13. | రూ. 10,000-00 | శ్రీ టి. వేదాంతము గారు, I.A.S., Retd., విశాఖపట్నం. |
| 14. | రూ. 1,116-00 | శ్రీ డి.వి.యస్. ఆంజనేయులు గారు, విశాఖపట్నం, వీరి కుమారుడు చి॥ ఓంకార్ సాయి ప్రసాద్ గారి జన్మదిన సందర్భముగా |

చెలువౌ రత్నఘటంబునందతండు సుశ్రీఖండ ఖండబులం
దిలపిణ్యాతము వండే, నారుగల తర్థిన్ సప్తవర్ణావృతుల్
నిలిపేన్, జిల్లేడు దూదికై పుడమి దున్నెన్ బైడినాగేళ్ళ, ని
మ్ముల గర్మక్షితి బుట్టి యెవ్వడు దపంబుల్ సేయం ॥

తాత్పర్యం :– కర్మ భూమియగు ఈ భరత ఖండమున జన్మించియు ఎవడు తపము నాచరింపడో అట్టి భాగ్యహీనుడు వైడూర్య మణిచేత నిర్మింపబడిన వంట కుండ యందు మంచి గంధపు కట్టెలతో తెలిక పిండిని వండువానితోడను, జిల్లేడు దూది కోటకు బంగారు నాగలితో భూమిని దున్నువాని తోడను కర్పూర పుటుంబుల నటికి వానితో ఆళ్ళకు కంచె వేయు వానితోను సమానుడగును. అనగా శ్రేయస్సు గోరువాడు సర్వవిధముల సత్కర్మము నమష్ఠింపవలయునని భావము.

– భర్తృహరి సుభాషితములు



# ఓం
# శాంతి

విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక
స్థాపకులు : పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్‌జీ మహరాజ్
గౌరవ సంపాదకులు : స్వామిని వినమ్రానంద

**సంపుటి : 93** **అక్టోబరు - 2017** **సంచిక : 10**

## విషయసూచిక

పేజి నెం.


| | | |
|---|---|---|
| 1. | ప్రార్థన - శ్రీ మహాలక్ష్మీ అష్టకమ్ | 02 |
| 2. | ధ్యానము - చరణ శృంగరహిత స్తోత్రము | 04 |
| 3. | మాతాజీ - డా॥ మల్లంపాటి సువర్చల | 06 |
| 4. | ప్రణవము - బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు | 07 |
| 5. | ధ్యానము - స్వామి ఓంకార్, అనువాదం : స్వామి తత్త్వవిదానంద | 11 |
| 6. | శ్రీ కృష్ణ భక్తి ప్రధానమైన వ్రతము | 14 |
| 7. | సర్ప సమాచారము - శ్రీమతి వాడ్రేవు శారద | 23 |
| 9. | గోశాల పునర్నిర్మాణము - వివరములు | 26 |
| 10. | వార్తలు - విరాళాలు | 29 |


☛ ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి - రచయితలే బాధ్యులు కాని, సంపాదకులు కారు. **– ఎడిటర్**

*జీవిత సభ్యత్వం (12 సం॥) : రూ. 1000/-* *సాలుసరి చందా : రూ. 100/-*

# ప్రార్థన

## (శ్రీ మహాలక్ష్మి అష్టమ్)

**నిష్కపట హృదయంతో, వినిర్మల హృదయముతో ప్రార్థింపుము.
అప్పుడు భగవంతుడు నీ ప్రార్థన తప్పకుండా వినును.**

**నమస్తేஉస్తు మహామాయే శ్రీపీఠే సురపూజితే ।
శంఖ చక్ర గదా హస్తే మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

మహాలక్ష్మీ! నీకు నమస్కృతులు. శ్రీపీఠ నివాసియై, దేవతలచే పూజింపబడుచు, హస్తములయందు శంఖమును, చక్రమును, గదను ధరించి శోభించు మహా తల్లీ! నీకు వందనములు.

**నమస్తే గరుడారూఢే కోలాసుర భయంకరి ।
సర్వ పాపహరే దేవి మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

మహాలక్ష్మీ! నీకు నమస్కృతులు. గరుడునిపై ఆసీనురాలవై, కోలా సురునికి భయరూపిణివై సర్వపాపములను హరించుదానవై శోభించు ఆదిదేవీ! నీకు వందనములు.

**సర్వజ్ఞే సర్వవరదే సర్వ దుష్ట భయం కరి ।
సర్వ దుఃఖ హరే దేవి మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

సమస్త విషయములను ఎరిగినదియు, సమస్త వరములను ప్రసాదించునదియు, దుష్టులందరికి భయరూపిణియు, సర్వ దుఃఖములను పోగొట్టునదియునగు శ్రీదేవికి వందనములు.

**సిద్ధిబుద్ధి ప్రదే దేవి భుక్తి ముక్తి ప్రదాయిని ।
మంత్రమూర్తే సదా దేవి మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

సిద్ధి బుద్ధులను ప్రసాదించు నదియు, భుక్తి ముక్తులను ప్రసాదించు నదియు, మంత్ర స్వరూపిణియైన ఆదిలక్ష్మికి వందనములు.

**ఆద్యంత రహితే దేవి! ఆద్యశక్తి మహేశ్వరి ।
యోగజ్ఞే యోగ సంభూతే మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

ఆద్యంతములు లేనిదియు, ఆద్యశక్తి స్వరూపిణియు, నిత్యమైనదియు, యోగము





నుండి పుట్టినదియు, యోగము ద్వారా కలుగునదియునగు మహాలక్ష్మికి వందనములు.

**స్థూల సూక్ష్మ మహారౌద్రే మహాశక్తి మహోదరే ।
మహా పాప హరే దేవి మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

స్థూల సూక్ష్మ స్వరూపిణియు, గొప్ప రౌద్రము ప్రదర్శించునదియు, గొప్ప శక్తి కలదియు, సర్వమును హరించునదియు, గొప్ప పాతకములను పోగొట్టునదియునగు మహాలక్ష్మికి సమస్కృతులు.

**పద్మాసనస్థితే దేవి పరబ్రహ్మ స్వరూపిణి ।
పరమేశి జగన్మాతః మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

పద్మాసనముపై ఆసీనురాలైనదియు, పరబ్రహ్మ స్వరూపిణియు, పరమాత్మ స్వరూపిణియు, జగన్మాతయునైన లక్ష్మీ దేవికి వందనములు.

**శ్వేతాంబర ధరే దేవి నానాలంకార భూషితే ।
జగస్థితే జగన్మాతః మహాలక్ష్మి నమోஉస్తుతే ॥**

శ్వేత వస్త్రధారిణియు, నానావిధములైన ఆభరణములను ధరించినదియు, జగత్తుకు కారణమైనదియు, జగన్మాతయునైన లక్ష్మీదేవికి నమస్కృతులు.

---

### శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి !

- శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.
- సం॥ర చందా రూ. 100/-, జీవిత చందా రూ. 1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే). M.O. ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.
- M.O. ఫారంలో దిగువ For Communication భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.
- చందా కాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొంటే మంచిది.
- అడ్రసు మార్పును ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి.
- చందా వివరములు తెలుపని యెడల సొమ్మును విరాళముగా జమ చేయబడును.

**కార్యదర్శి, శాంతి ఆశ్రమం (PO)**
వయా శంఖవరం-533 446, తూ॥గో॥ జిల్లా.

# ధ్యానము

## (చరణ శృంగరహిత స్తోత్రము)

**ప్రార్ధన ద్వారా మనస్సు ఏకాగ్రమైనంతనే భగవానుని మీదకు మరలును. పిమ్మట సరియైన ధ్యానము సాధ్యమగును.**

**అనంతనవరత్నవిలసత్కటకకింకిణి ఝుళంఝుళఝుంళంఝుళరవం**
**ముకుందవిధిహస్తగతమర్దలలయధ్వని ధిమిద్దిమితనర్తనపదం**
**శకుంతరథబర్హిరథనందిముఖదంతిముఖభృంగిరిటిసంఘునికటం**
**సనందసనకప్రముఖవందితపదం పరం చిదంబరనటం హృది భజ.**

**తాత్పర్యం :** ఆయన చేతులుకున్న నవరత్న కంకణాలు నిక్వణాలు చేస్తున్నాయి. చిరుమువ్వలు ఝుళ ఝుళారావాలు చేస్తున్నాయి. హరి బ్రహ్మలు మృదంగం వాయిస్తుంటే ఆయన పాదాలు అనుగుణంగా నర్తిస్తున్నాయి. ఆయన నృత్యాన్ని దర్శించే ప్రేక్షకులు సామాన్యులు కారు – హరి, కార్తికేయుడు, నంది, భృంగి, వినాయకుడు – ఎందరు ప్రముఖులో దగ్గరగా కూర్చొని చూస్తున్నారు. సనక సనందనాది ప్రముఖులు ఆయనకి నమస్కరిస్తున్నారు. ఆ చిదంబర నటేశ్వర ప్రభువుని హృదయంలో ధ్యానించు.

**వ్యాఖ్య :** నాట్యం అనేది కేవలం చేతులతోనో, కాళ్లతోనో చేసేది కాదు. సర్వకళాత్మకమైనది నాట్యం. పరమేశ్వరుడు సర్వకళామయుడు.

**శ్లో॥ కంఠేన లంబయేత్ గీతం, హస్తేనార్థం ప్రదర్శయేత్,**
**చక్షుభ్యామ్ దర్శయేద్భావం పాదాభ్యామ్ తాలమాచరేత్. (అభినయదర్పణం)**

గొంతుకలో పాట రావాలి. హస్తాల ద్వారా అర్థం తెలియాలి, చూపు ద్వారా భావాన్నీ, పాదాల ద్వారా లయనీ వెలువరించాలి.

తాండవ నృత్యం పరమేశ్వరునికి ప్రత్యేకమైనది – కాళికా తాండవం, గౌరీ తాండవం, సంధ్యా తాండవం, సంహార తాండవం, త్రిపుర తాండవం, ఊర్ధ్వ తాండవం, ఆనంద తాండవం అని తాండవ నృత్యం ఏడు రకాలు. ఆనంద తాండవంలో సృష్టి, స్థితి, లయ, తిరోభావ, అనుగ్రహాలని పంచ నృత్యాలు ఉంటాయి.

ఆనంద తాండవాన్ని దారువనంలో ఋషుల గర్వాన్ని అణచినప్పుడు మొదటిసారిగా పరమేశ్వరుడు ప్రదర్శించాడు. ఆ సమయంలో ఆయన వెంటనే విష్ణువు కూడా ఉన్నాడు,



చూచాడు. మరోసారి అక్షయవటం క్రింద తపస్సు చేసుకొనే సనక సనందనాదులకి, పాణినికి చూపి వారికి మోక్షమూ, అతడికి మాహేశ్వర సూత్రాలూ ప్రసాదించాడు. తిరిగి చిదంబరంలో పతంజలివ్యాఘ్ర పాదుల కోసం ప్రదర్శించాడు. చిదంబరంలోని కనకసభకి ఎందరో పరుగు పరుగున చేరుకున్నారు. నాట్యాన్ని చూచి తరించారు.

పతంజలి ఈ నాట్యాన్ని చూడడం కోసమే తపస్సు చేసి, శివుని వాగ్దానం పొంది, భూమిపై అవతరించి ఎంతో ఉత్సుకతతో వేచివున్నాడు. శివుని హస్త పాద విన్యాసాలని కళ్లతో చెవులతో జుర్రుకొని హృదయాన్ని నింపుకున్నాడు. ఆయన హృదయం కూడా ఆనందంలో తాండవించిందేమోనన్నట్లుగా ఈ వాగ్రూపమైన పద విన్యాసం వెలువడింది.

**శకుంతరథ :** శ్రీ మహావిష్ణువు పక్షివాహనుడు, భక్తిజ్ఞానాలనే రెండు రెక్కలు సమానంగా ఎదగాలి. కర్మ అనే పుచ్ఛం ఉండాలి. అలాంటి సాధకుడే ఆయనకి వాహనంగా వుండి స్వామి కార్యాలు నెరవేర్చగలడు.

**బర్హిరథ :** కుమార స్వామి నెమలి వాహనుడు. ఆయనకి ఆరు తలలు, అయిదు జ్ఞానేంద్రియాలు, మనస్సు కూడిన ఆరూ ప్రపంచాన్ని చూడడానికి గాను శరీరమనే అందమైన నెమలిపై ఎక్కి తిరుగుతాయి. ఇతడే జీవుడిగా సంచరించే సామాన్య మానవుడు. ఆది దంపతుల కలయిక ఫలం.

**నంది ముఖ :** నంది శివభక్తుడైన శిలాదుని కుమారుడు. శిలాదుడు అయోనిజుడైన కుమారుడు కావాలని తపస్సు చేస్తే శివుడే అలా ఉద్భవించి చివరికి శివుని ప్రమథగణాలలో ఒకడుగా, ఆయన వాహనంగా అయ్యాడు. నందీశ్వరుణ్ణే శివరూపంగా కొలుస్తారు కూడాను. శివలీలలు నందీశ్వరుని చేత సనకాది ఋషులకు చెప్పబడ్డాయి.

**దంతిముఖ :** పార్వతీదేవి నలుగుపిండితో బొమ్మను చేసి ప్రాణం పోయగా అందమైన బాలకు డయ్యాడు. బయట కాపలాగా అతణ్ణి వుంచి లోపల స్నానం చేస్తూండగా పరమశివుడు వచ్చి తన్ను ఆటంకపరచిన బాలుని తల ఖండించి లోపలకు వెళ్లాడు. చివరికి అతడు తన కుమారుడే అని తెలిసి ఉత్తర దిక్కున తల పెట్టుకొని నిద్రించే ఏనుగు తలని ఖండించి తెచ్చి అతికించాడు. ఇలా వినాయకుడు గజాననుడు అయ్యాడు.

పార్వతీ పరమేశ్వరులు ఆదిదంపతులైన ప్రకృతి పురుషులు. ప్రకృతి ద్వారా రూపొందిన జీవుడు బాహ్యదృష్టి కలిగి, పురుషుడి ప్రవేశాన్ని అడ్డగిస్తాడు. అప్పుడు పురుషుడు ఆ బాహ్య దృష్టిని ఖండించి, తరించి బయట పడడానికి వీలైన వివేకాన్ని కలిగిస్తాడు. ఉత్తరంగా పడుకొన్న ఏనుగు తలని అతికించడం అంటే అంతర్దృష్టి నివ్వడమే. ఏనుగు తల శక్తిమంతమైన బుద్ధి. దానికి వున్న తొండం సన్నని సూదిని ఎత్తగలదు, మహావృక్షాలని పడగొట్టగలదు. అలాగే,

వివేకవంతమైన బుద్ధి బాహ్యావిషయాలని తీక్షణంగా చేధించగలదు. సూక్ష్మమైన అధ్యాత్మిక విషయాలని పైకి తీయగలదు. వివేకంతో కూడిన బుద్ధియే దంతిముఖుడు.

**భృంగిరిటి :** భృంగి కూడా మహాభక్తుడైన ఋషి, శివుని తప్ప మరొకరిని సేవించడు. ఒక రోజున శివదర్శనం కోసం కైలాసానికి వచ్చేసరికి ఆయన అర్ధనారీశ్వర రూపంలో ఉన్నాడు. తాను ప్రదక్షిణం చేస్తే పార్వతీదేవికి కూడా ప్రదక్షిణ నమస్కారాలు చేసినట్లు అవుతుంది. అందుకని అతడు భృంగంగా మారి శివపార్వతుల మధ్య సన్నని కన్నం తయారుచేసి అందు గుండా పోయి కేవలం శివునికే నమస్కారం చేశాడు. అందుకు పార్వతి కోపించి అతడి రెండు కాళ్ళూ చచ్చుపడిపోవాలని శాపమిచ్చింది. భక్తవత్సలుడైన శివుడు అతడికి మూడో కాలు ప్రసాదించి నడవడానికి ఆస్కారం కలుగజేశాడు.

ప్రపంచం ద్వంద్వాలతో కూడింది. ప్రకృతిని వదిలి పరమేశ్వరుని ఒక్కణ్ణే సేవించినప్పుడు, ద్వంద్వాల తిరుగుడు పోయి పరమేశ్వరుని కొరకే సంచారం అవుతుంది.

# మాతాజీ

- డా॥ మల్లంపాటి సువర్చల
SMVRM Hospital, Tanuku

**నిను జూచినంతనే నను నే మరచితి
పోయిన పెన్నిధి దొరికినట్టున్నది
అమృతమును పంచిన అమ్మా "మాతాజీ"
శాంతిమయం నీ హృదయం
తొలగిపోయే నాలో అశాంతి
మనసంతా శాంతి నా మనసంతా శాంతి**

**ధనముతో, దర్పముతో కొనగలమా శాంతిని
శాంతిమయులగు మహాత్ముల దర్శనమే శాంతి
ఎన్నో వత్సరముల మీ తపోధనమే
మాకు పంచు శాంతి తరుగని పెన్నిధి**

**శాంతి వనములోని ఓ శ్వేత కపోతమా
ఎందరికో శాంతి పంచి నీవు ముక్తి పొందావు**

**మాకు దారి చూపిన అమృతమయి "మాతాజీ" – అమృతమయి "మాతాజీ"**



# ప్రణవము

**(శ్రీ శాంతి ఆశ్రమ శతజయంతి ఉత్సవాల సందర్భంగా
తేది. 30-11-2016న కాకినాడ శాఖలో ఇచ్చిన దివ్య సందేశము)**

*- బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరావు*

**నీటి యందు పంచదారవలె ,
ప్రవణమను అమృత సాగరమున లీనము కమ్ము.**

*(గత సంచిక తరువాత)...*

**శ్లో॥ బాలుం దాడుచు నాతపత్ర మని సంభావించి పూగుత్తి కెం
గేలం దాల్చినలీల లేనగవుతో గృష్ణుండు తా నమ్మహా
శైలంబున్ వలకేల దాల్చి విపులచ్ఛత్రంబుగా బట్టినా
భీలాభ్రచ్యుత దుళ్ళిలా చకిత గోపీగోప గోపంక్తికిన్ ॥**

ఆ కొండని పైకెత్తి, ఇలా చిటికెన వ్రేలుపైన ధరించి ఏడు రాత్రిళ్లు ఏడు పగళ్లు కాపాడాడు. ప్రధానంగా గోవుల్ని కాపాడాడు. కాబట్టి కామధేనువు 'గోవిందా' అని పేరు పెట్టింది. ఏడు రాత్రుళ్లు, ఏడు పగళ్లు అందర్నీ కాపాడావు, నిజానికి ఏడు రాత్రుళ్లూ, ఏడు పగళ్లూ కాకుండా బ్రతకడానికి, చావడానికి ఎనిమిదో రోజు లేదు. 90 ఏళ్లు బ్రతికినా, వందేళ్లు బ్రతికినా, డెబ్భై ఏళ్లు బ్రతికినా ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శని ఏడు రోజులు తప్ప, చావడానికి మాత్రం ఎనిమిదో రోజు ఏదీ! ఏడు రోజులే. ఈ బతికున్న ఏడు రోజులు కాపాడగలిగిన వాడివి నువ్వే అని నేనెప్పుడు తెలుసుకున్నాను? నన్ను నేను కాపాడుకోగలిగిన వాడిని కాదు. 'బ్రహ్మము'గా ఉన్న నీవు ఒక రూపాన్ని పొందావు ఒకప్పుడు లోకాన్ని కాపాడడానికి. అప్పుడు నీకో పేరొచ్చింది 'గోవిందా' అని. అటువంటి 'గోవిందా'! నేను నీకు చెందిన వాడిని తప్ప, "నాఅంత వాడను నేను కాదు" అని చెప్పి, "నమః". ఇప్పటి వరకు ఏ స్థితిలో వున్నాడు "మనః", మనః అంటే "నాది నాది", "నేను, నేను, నేను". తాబేలు ఉందనుకోండి, మీరు కొడదామని దగ్గరకెళ్ళి కర్ర పట్టుకొన్నారనుకోండి. ముందు డిప్పలోకి లాగేసుకుంటుంది ముందు తలని, నాలుగు కాళ్ళని డిప్ప కిందికి లాగేసుకుంటుంది. మీరేం చేస్తారు. కర్ర పెట్టి డిప్పమీద కొడతారు. దానికేమి అవ్వదు. అలా అరగంట కదలదు. అలాగే వుంటుంది, వింటుంది జాగ్రత్తగా. వీడు ఇక్కడే ఉన్నాడా? వెళ్ళిపోయాడా? ఇక్కడే ఉన్నాడా? అని వాడు వెళ్ళిపోయాడని నిర్ధారణ అయ్యిందనుకోండి, మెల్లిగా బుర్ర (తల) ఒకటి బయట పెట్టి చూస్తుంది. ఆ! వెళ్లిపోయాడనుకుంటే, నాలుగు కాళ్లు బయట పెడుతుంది.

ఇక కదలిక మొదలు పెడుతుంది. ఇప్పుడు ఎంత కాలం అలా కదులుతుందో, అంతకాలం మీరు కొడదామనుకుంటే, డిప్ప మీద తగులుతుంది కానీ, తాబేలుకి తగలదు. "జీవుడు" కూడా ఏం చేస్తుంటాడంటే, ఐదు ఇంద్రియములతో కదులుతూ వుంటాడు. శబ్ధ, స్పర్శ, రూప, రస, గంధములతోటి కళ్లు కొంత సుఖం నాయక ముందు ఇది చెబుతుంది ఇది ముఖం తాబేలు ముఖం. నాయక, 'నయన' కన్ను వెళుతుంది. ఏదో చూస్తుంది. అక్కడికి, ఏదో కావాలి, ఏదో వినాలి, చెవులు, ముక్కు, నాలుక, చర్మం, రోమాలు, ఎక్కడకో వెళ్లి ఏదో ప్రవచనమో, కీర్తనో, మంచి పాటో, మహా భక్తుణ్నో చూసారనుకోండి. కాస్సేపు ఈ ఐదు లోపలికెళ్ళిపోతాయి. 'శ్మశాన వైరాగ్యం', 'పురాణ వైరాగ్యం' అని కాసేపు లోపలికెళ్ళిపోతాయ్. రెండు గంటలసేపు అలాగే వుండిపోతాయ్. తరువాత బయటికొస్తాయ్. ఎంతకాలం ఇలా ఉందో అంతకాలం అది చావదు. అది చచ్చిపోవాలంటే, తాబేలుని తిరగేసి ఒక చీపురు పుల్ల పెట్టి కొట్టారనుకోండి, చచ్చిపోతుంది. "మనః" చచ్చేది కాదు, తిరగేయండి "నమః" చచ్చిపోతుంది. "ఓం కేశవాయ నమః", "నేను-నాది" ఈ రెండే పుట్టుకలన్నింటికీ కారణం. సంసార చక్రమంతటికీ తిరగడానికి కారణం ఇదే. ఇదే మధు-కైటభులు అంటారు. 'మధు' అంటే తేనె చుక్క. కైటభులు అంటే కీటకములు (పురుగులు). ఒక్క తేనె చుక్క ఉందనుకోండి, దాని చుట్టూ గుండ్రంగా నల్ల చీమలు పట్టుకుంటాయ్, అలా నాకుతూ ఉంటాయి. "ఒక్క నేను", దానికి ఎన్ని "నేను"లో "నేనే కోటేశ్వరరావు" అన్నాననుకోండి, నా ఉత్తరీయం. నా రుద్రాక్షలు, నా గడియారం, నా ఉంగరాలు, నా ఇల్లు, నా భార్య, నా పిల్లలు ఇన్ని 'నా'లు కోసం ఎంత తప్పు పనులు, ఎంత మోహం, ఎంత అజ్ఞానం, చివరకు ఇదే పుట్టడము, రావడమూ. ఈ "నేను-నాది", "మనః" ని తిరగరాసి "నమః"గా కనబడాలి. "నాది కాదు నీది", "నేను కాదు నువ్వు", "నువ్వు నీకు చెందినది". "నేను నాకు చెందినది", పోయినది. ఎందుకని! నువ్వు దీనిని నిర్మించినవాడివి. నువ్వు దీనిని నిర్వహిస్తున్నవాడివి. నువ్వు నాకు సేవ చేయడానికి ఒకరుండాలని పరమ ప్రేమతో ప్రవర్తించే భార్యని ఇచ్చినవాడవు. నువ్వు ఒక కొడుకుని ఇచ్చినవాడివి. నువ్వు ఒక ఉద్యోగం ఇచ్చినవాడివి, నువ్వు ఒక 'మేథా' రూపంలో వుండి ఉద్యోగం చేయించి, జీతం ఇప్పించి, గౌరవంగా బ్రతకడానికి కారణం అవుతున్నటు వంటి వాడివి, నువ్వు ఆలోచనగా వున్న వాడివి, నువ్వే వాక్కుగా బయటికి వచ్చినవాడివి. నువ్వే ఉపన్యాసం చెప్పాడన్న కీర్తి తెచ్చిపెట్టినవాడివి. ఇప్పుడు "నేను-మనః" పోయింది. వాడు వాడివి, నేను నాది లేదు. ఇక పాపమేది, పుణ్యమేది. 'ఓం' నామముగా మారితే, నిర్గుణము సగుణమైతే, దానియందు రమిస్తే 'నమః' చెప్తే విచారణ యందు కర్మగా మారితే, చివరగా దేన్ని చూసావో, దాని యందు లయమైపోతున్నావు. అదే మంత్ర పుష్పం. చివరి కొచ్చేటప్పటికి ఏం చెప్తున్నావు? పూజ చేసి అప్పటి వరకు పూజ చేసినంతసేపు ఎదురు గుండా ఏదో ఒక మూర్తిని పెట్టి ఇదే భగవంతుడు, ఇదే భగవంతుడండీ, ఆయనకు అర్ఘ్యం



ఇచ్చి, పాద్యం ఇచ్చి పూలదండ వేశాను. తులసి దళం వేశాను. ఆయనకు నైవేద్యం పెట్టాను. నా కోరిక తీరుస్తాడండీ అంటాడు. మంత్రపుష్పం అది మామూలు పువ్వు కాదు.

"మననాత్ త్రాయతే ఇతి మంత్రః", బాగ మనసులో పట్టుకుంటే రక్షించే పువ్వు. జ్ఞానమైనటువంటి పువ్వు. ఆ పువ్వు చేతిలో పట్టుకొని నించున్నాడు. నించోని ఒక మాట చెప్పాడు. "నాన్యః పంథా అయనాయ విద్యతే", అన్నాడు. ఉత్తిదే, ఇదంతా కాదు. ఏది నిజం! "దేవుడ్ని తెలుసుకోవడానికి ఇప్పుడు నేనేం చెబుతున్నానో, అదే నిజం. ఇంకో మార్గం లేదు". "మనం చెప్పుకున్నాం కదా! మంత్ర పుష్పంలో "నాన్యః పంథా అయనాయ విద్యతే" ఇంకొక పదం లేదు. మరి ఎలా తెలుసుకుంటావ్? ఎక్కడో వుండడు. ఇక్కడే ఉన్నాడు. ఇక్కడే వుండి కాంతి పుంజముగా ఉన్నాడు. "నమః" - "మనః అవ్వడం", "బాగా పట్టుకోండి ఇంతకన్నా వివరణ చేయడం నావల్ల కాదు - ఒక్కరోజులో"". ఎప్పుడైనా సరే ఇలా అన్నానను కోండి నేను, నాకు ఆకలేస్తోంది, నాకు దాహమేస్తోంది, నాకు బాధగా వుంది, నేను సుఖంగా వుండాలి. ఇలా, ఇలా, ఇలా (నాకేసి వ్రేలు) తిప్పుతాను. మీరు చెప్పవలసివస్తే, మీకూ ఆకలేస్తోంది. అప్పుడు మీరేం చేస్తారు. అప్పుడు మీవంక చూపిస్తూ నాకు ఆకలి వేస్తోందని నన్ను చూపిస్తారా? మీరు నాకు ఆకలేస్తోంది అని, పోనీ, నాకు (అంటే) ఎదురుగా ఉన్న వ్యక్తిని అంటారా? నాకు ఆకలేస్తోందని తొడ చూపిస్తారా? నాకాకలేస్తోందని పాదం చూపిస్తారా? నాకు ఆకలేస్తుందని ఇక్కడ (హృదయంవైపు) చూపిస్తారు. మీరు ఇక్కడే (హృదయం దగ్గరే) నాకు అంటున్నారు, నేను ఇక్కడే నాకు అంటున్నాను. మరి "ఇక్కడ వున్నది", అక్కడ వున్నది" వేరెందుకయ్యింది? అంటే ఇక్కడ ఉన్నది "నేను" అయ్యింది. అక్కడ వున్నది "నీవు" అయ్యింది. ఈ మధ్యలో ఉన్నది ప్రపంచమయ్యింది. ఇక్కడ వున్న దాని ఆకలి, అక్కడ వున్న దాని ఆకలి "ఒక్కటే". ఈ "నేను"కి, ఆ "నేను"కి తేడా లేదు. ఈ "నేను" విస్తరిస్తే, "నేను"లన్నిటికీ "పెద్ద నేను" అన్నాననుకోండి. ఆ "నేను"కి పెట్టకుండా, ఈ "నేను" తినదు. ఎందుకంటే, ఈ చేత్తో తెలిసో తెలీకో ఎప్పుడో పిల్లల్ని ఒక దెబ్బ వేశాం ఏమో! కానీ దీంతో (చేయితో) దీన్ని (శరీరాన్ని) కొట్టానా ఎప్పుడైనా? పోనీ, ఇది దీన్ని కొడుతుందా? కొట్టదు. ఎందుకనీ? ఈ రెండూ కలిపి "నావి" నావైనప్పుడూ ఎందుకు కొట్టుకుంటాయి? కొట్టుకోవు! ఇదంతా కలిపి (శరీరం) ఒక "నేను", ఈ ప్రపంచమంతా కలిపి ఒకటే "నేను". ఇప్పుడు చెయ్యి నాథుడు నేను తినడం కాదు, అది కూడా తింటేనే నేను తిన్నట్టు అన్నాననుకోండి !

లోపల ఆ భావనా, వికాసమూ కావాలి. అంటే కరుగుతున్నాడని గుర్తు. ఇందాక మీకు చెప్పానే సముద్రంలోకి ఉప్పు బొమ్మ ప్రయాణం చేసి సముద్రం లోతు తెలుసుకుందామని ప్రయత్నము చేసిందనుకోండి, లోతు తెలుసుకొనే లోపల సముద్రంలో కలిసిపోతుంది. అలా మీరు 'ఓం కేశవాయ నమః', 'ఓం నారాయణాయ నమః', 'ఓం మాధవాయ నమః', 'ఓం

నిధనపతయే నమః', 'ఓం శ్రీమాత్రే నమః' అంటూండడంలో ఎక్కడో అక్కడ ఆ 'ఓం'కి, 'నమః'కి మధ్యలో ఉన్న నామానికి ఏమిటి సంబంధము? అని విచారణ చేశారనుకోండి, మీరు సముద్రంలోకి వెళుతున్న ఉప్పు బొమ్మ అయ్యారు. అప్పుడు ఏం అవుతుందంటే, "మనః" చచ్చిపోయి, "నమః" అయిపోయి ఈ నామాన్ని భక్తితో పట్టుకొని, 'ఓం'లోకి వెనక్కి ప్రయాణం చేసి, చిట్టచివరకు 'ఓం' యందు లయమైపోయి, 'ఓం'గా నిలబడిపోతారు. "ప్రణవము"ను పొందేశారు. తానే ప్రణవము అయ్యాడు. అదే ప్రణవము యొక్క గొప్పతనం. అంతే అని నేను పూర్తి చేయలేను. ఎందుచేత అంటే "ప్రణవము" ఆది యందు ఉన్నటువంటి శబ్ధము. శబ్ధము అంటే మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. అర్ధ సమన్వయం అయితే శబ్ధం, అర్ధ సమన్వయం లేకపోతే ధ్వని అంటారు. ఉదా:- నేను అకస్మాత్తుగా టక్, టక్ (టేబుల్ శబ్ధం) చేసాను అనుకోండి, మీకు అనుమానం వస్తుంది. ఎందుకు ఆయన అలా చేసారు! ఎవర్నో పిలుస్తున్నారు అనే అనుమానం వస్తుంది. ఇప్పుడు నేను చేసిన శబ్ధమునకు ఒక అర్థం ఉన్నది. ఒక్కొక్కసారి అది శబ్ధము కాకపోవచ్చు. శబ్ధము కాక సంకేతమునకు అర్థం వుంటుంది. (శబ్ధము లేకుండా చేతితో ఇలా సైగ చేస్తే) కూర్చున్న ఆయన లేచారా? లేదా? నేనేమన్నా అన్నానా? ఇలా చూపించి రెండు మూడుసార్లు అలా అంటే కూర్చున్నాడా? సంకేతమునకు శబ్ధమున్నది. శబ్ధమునకు అర్ధమున్నది. ధ్వనికి అర్ధముండదు. పసిపిల్లాడు 'ఉంగా' అన్నాడనుకోండి, అంటే ఏంటండీ అన్నారనుకోండి మీరు! నేను చెప్పలేను ఉంగాకి అర్థం ఏమిటి? అదో "ధ్వని" అంతే. ధ్వనికి అర్ధముండదు, "శబ్ధము"నకు అర్థం వుంటుంది. అందుకే "వేదము"నకు "శబ్ధరాశి" అని పేరు.

*(సశేషం...)*

> "భగవత్సాక్షాత్కారాన్ని కోరి ఎందరో మహాపురుషులు చాలాకాలం జపతప ధ్యానాల, ప్రార్ధనలు, పూజలు నిర్వహించిన చోట భగవంతుడు తప్పక వుంటాడు. ఆ సాధకుల పారమార్థిక భావాలు ఆ ప్రదేశంలో నిండి ఉంటాయి. ఆ పుణ్య స్థలంలో మానవుడు ఆత్మ ప్రబోధం పొంది భగవంతుణ్ణి సులువుగా చూడగలుగుతాడు".
>
> **- శ్రీరామకృష్ణ పరమహంస**



# ధ్యానము

**ఆంగ్లమూలం : స్వామి ఓంకార్** **అనువాదం : స్వామి తత్త్వవిదానంద**

## ఓ ప్రియమిత్రులారా! నేను ఒక చిత్రము గురించి చెబుతాను.

*(గత సంచిక తరువాత...)*

మీరు దైవము నుండి మీకు సంక్రమించిన జన్మహక్కు అగు ఈ చైతన్యము నందు ఒకే ఒక క్షణము నిలిచి ఉండగల్గినారనుకొనుడు. అప్పుడు మీరు ఆ చైతన్యము నందు రెండు క్షణములు ఉండగలరు. అదే క్రమములో ఎన్ని నిముషములైననూ, గంటలైననూ కూడ నిలిచి ఉండగల్గుదురు. ఈ విధముగా మీరు ఈ దైవీచేతన యొక్క కాలమును పెంచవచ్చును, దానిని గాఢము కూడ చేయవచ్చును. అప్పుడు మీరు దేశము, కాలము, కారణకార్యభావముల చేతననే అధిగమించగల్గుదురు. అప్పుడు అనంతత్వము యొక్క స్థాయి మీకు అందుబాటులోనికి వచ్చును. ఆ స్థాయి చాలా విస్తృతమైనది, శూన్యము వంటిది. ఆ స్థాయి మీకు శాశ్వతముగా అందుబాటులో ఉండిపోవును. దాని వలన మీ దేహము, ప్రపంచ విషయముల పైకి పరుగెత్తే ఇంద్రియములు నిగుపయోగములై, ఆ కారణముగానే పూర్తిగా చెరిపి వేయబడును. కర్మరాహిత్యం వలన అవి క్షీణించును. మీరు చేసే పనులు అధ్యాత్మికములైన[1] ఇంద్రియముల ద్వారా ఆధ్యాత్మిక స్థాయి వైపు అభిముఖములై, నిరంతరముగా అదే స్థాయికి అనువర్తించును. దేహము విషయమై మరణించి ఆత్మ విషయమై జీవంతముగా చేయబడిన వాడు అనే నానుడికి తగ్గట్లుగా మీరు తీర్చిదిద్దబడతారు. మీరు ప్రపంచము మరియు తక్కువ స్థాయికి చెంద ఆత్మ[2] విషయమై మరణించినవారై, మీ జీవము ఉన్నత స్థాయికి చెందిన (యథార్ధమైన, ఉపాధి-తాదాత్మ్యము లేని) ఆత్మకు అభిముఖముగా వేగిరపడును. శారీరక భోగముల వెంట పడే మనస్సు వెనుక నడుచుట మాని, మీరు ఆత్మ వెంబడి స్వర్గమయ జీవనము యొక్క నూతన పర్వములోనికి నడువ మొదలిడెదరు. మీరు ఒక మార్పును, ఒక వినూత్న జన్మను, ఒక పునరుజ్జీవనమును పొందినారు. ఇప్పుడు మీరు స్వర్గము లేక అంతర-ఆనందము యొక్క సామ్రాజ్యములో ఉన్నారు. ఇప్పుడు జీవనదృక్పథము, జీవనవైఖరి పూర్తిగా మారిపోయినవి. మొత్తం సంబంధం (ప్రపంచముతో) మారిపోయినది. ఈ పైన మీరు రక్తమాంసములకు లేదా దేహమునకు చెందిన వ్యక్తులను గాని, వస్తువులను గాని యెరుగనే యెరుగరు. మీరు స్వర్గలోకనివాసి అయినారు గనుక, ఇప్పుడు మీ సంభాషణ

*1 *శమదమాదుతలో కూడినవి.*

*2 *దేహాదులతో తాదాత్మ్యము వలన పుట్టిన కల్పిత-ఆత్మ.*

ము లోపలి స్వర్గమునందలి తండ్రితో మాత్రమే ఉండును. ఇప్పుడు ఆత్మనిష్ఠులై ఉండుట చాలా సహజము అయినది. మిమ్ములను దానినుండి మళ్లించుటకు ఒక అద్భుతము జరుగవలసి యుండును. అంతకు తక్కువ మిమ్ములను మీ నిష్ఠ నుండి తప్పించలేదు. అంతే గాదు, మిమ్ములను మీ నిష్ఠ నుండి తప్పించుట అసంభవమని కూడ చెప్పవచ్చును. ఈ దేహము నందు మరియు ఈ ప్రపంచము నందు సుఖము గాని, సంతృప్తి గాని సుతరాము లేని పౌరులై ఉండుటను మీరు విడనాడినారు. మీరు పూర్తిగా మారిపోయినారు. ఎంత మారిపోయా రంటే, మీరు ఈ దేహమునందు, ఈ ప్రపంచము నందు అపరిచితులు మరియు పర్యాటకులు అయినారు. దేహసంబంధము లేకుండా భగవానునియందు, ఆత్మనిష్ఠ యందు ఉండుట మీకు సహజసిద్ధమైనది. ఇప్పుడు మీకు ప్రతి రోజు భగవానుని దినమే, అంటే పవిత్రము చేయబడినది, మరియు ఆనందదాయకము. ఇప్పుడు మీకు జీవితము అడ్డు-ఆపు లేని ఆనందమయ సంగీతము. దీనికి అంతకూ కారణము మీరు దేహనిష్ఠులై ఉండకుండా ఆత్మ నిష్ఠులై ఉండుటయే.

బాగున్నది. సరిగ్గా ఇదే విషయంలో మీకు సందేహము (ఆశ్చర్యము) కలుగవచ్చును. ఇటువంటి దైవత్వానుభూతి కలగాలంటే కఠినమైన అనుశాసనము మరియు అనేక సంవత్సరములు, లేదా ఒక జీవితకాలము, లేదా అనేక జన్మల కఠోర పరిశ్రమ ఆవశ్యకమ గునేమో! కొందరికి ఆవశ్యకము కావచ్చును. కాని మీ విషయంలో అట్లు కానక్కరలేదు. ఓ ప్రియమిత్రులారా! నేను మీకు ఓ విచిత్రమును గురించి చెప్తాను. ఎవరైతే ఒక క్షణము నందు దేహేంద్రియముల విషయమై జాగరూకులుగా ఉంటూ ఆత్మ విషయమై మృతప్రాయులై ఉండిరో, కాని వారే మరుక్షణమందు, లోపల భగవానుడు ఆవిర్భవించుట వలన, వారి జన్మ హక్కు అగు ఆత్మయొక్క అనుభూతియందు లగ్నమగుదురు. వారు ఖండితమైన దృష్టి గలవారే అయినా, ద్వైతముచే ప్రభావితమైన వాతావరణము ఉన్నప్పటికీ, జన్మసిద్ధమైన ఆ అధికారము లభించుటకు కనురెప్ప పాటు కాలము కూడ పట్టదు. వారు పరమాత్మ యొక్క అనుభూతి యందు నిమగ్నులై శాశ్వతముగా ఆత్మనిష్ఠులయ్యేటంతవరకు వారి దృష్టి పైపైకి ప్రసరించును. వారు ఒక తరము కాలమును ఒక క్షణములో దాటివేసెదరు. నెలలు, సంవత్సరములు, లేదా ఒక జీవితకాలము కూడ, శూన్యమో అన్నట్లు, సరళముగా అంతర్ధానమగును. ఇంతేగాక, మీరు ఈ మీ విశిష్టమగు దేహము యొక్క అభిమానమును కలిగి ఉండరు. మీ ప్రస్తుత జన్మ గాని, ప్రస్తుత దేశకాలములకు చెందిన ఈ ప్రపంచము గాని ఇంకెంత మాత్రము మీ చైతన్యములో భాగములు కావు. దానియందు భూతభవిష్యద్వర్తమానములు అన్నీ ఒకటి కాబోతున్నాయి. మీరు ఇప్పుడు సాక్షాత్తు ఆద్యంతములు లేని తత్త్వమునందు ఉన్నారు. సర్వము ఒక్కటియే. నీ దృష్టిలో, అనాది కాలము నుండి అనంతకాలము వరకు నీవే ఆ దైవమై ఉన్నావు. ఏ పరమాత్మయైతే కాలాపేక్ష లేనివాడో, దేహము యొక్క పరిసరముల సమన్వయమునకు మరియు ప్రపంచమునకు అతీతుడో, ఆ అద్వయ పరమాత్మతో మీరు ఒక్కటై ఉన్నారు. దానియందు మీరు పరమాత్మ యొక్క మరియు శాశ్వతత్వము యొక్క సామ్రాజ్యము యొక్క హద్దులు లేని స్వాతంత్ర్యములోనికి నూతనముగా జన్మిస్తారు. దేహాభిమానము యొక్క బంధములోనికి మీరు మరల జన్మించరు. మీ వినూత్న దర్శనమునకు శాశ్వతత్వము యొక్క స్వర్గములు తమంత తాము తెరుచుకున్నవి. మీరు పదార్థముల వాస్తవతత్త్వము (పరబ్రహ్మ) యొక్క సాక్షాత్-సన్నిధి యందు నిలిచి యున్నారు. ఆ అనుభూతి మీలో కలిగి మీకు తెలుస్తూ ఉంటుంది. మీరు ఆత్మ యొక్క హద్దులు లేని ప్రపంచము యొక్క కేంద్రము నందు అధిష్ఠించి యున్నారు. దానిని ప్రపంచము అనవచ్చునా? ఏమో! అక్కడ దేహమునకు చెందిన మరియు దేహము యొక్క స్థాయికి చెందిన భాషతో సుతరాము చెప్ప శక్యము కాని తత్త్వములను మీరు చూస్తారు. సర్వము ప్రేమ, ఏకత్వము, ఆనందము మరియు శాంతి, గొప్ప మహిమ! మహిమ! మహిమ!

*(సశేషం...)*

---

# కార్యక్రమములు

తేది. 18-10-2017 **నరక చతుర్దశి** ఉ॥ 7.30 ని॥లకు
శ్రీ కృష్ణ అష్టోత్తర శతనామార్చన

తేది. 19-10-2017 **దీపావళి** ఉ॥ 7.30 ని॥లకు
శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామార్చన
సా॥ 6.00 గం॥లకు దీప పూజ
శ్రీ గంగరాజు మాష్టారు వారిచే మాతృ ఆశ్రమం
దిగువ ప్రార్థనా మందిరములో నిర్వహించబడును.

తేది. 23-10-2017 **నాగచతుర్థి** ఉ॥ 7 గం॥లకు
శ్రీ నాగేంద్ర అష్టోత్తర శతనామార్చన ఓంకార మందిరం
పుట్టవద్ద బ్ర. సుహిత చైతన్య గారిచే నిర్వహించబడును.

# శ్రీ కృష్ణభక్తి ప్రధానమైన వ్రతము

**వ్రజ గోపికల వలె భక్తి కలిగి వుండుము.**

గౌరీవ్రతమన్నది స్త్రీల చేత మార్గశిరమాసమున ఆచరింపబడు ప్రసిద్ధమైన వ్రతము. ఇది పురుషులకు చతుర్విధ పురుషార్థములనిచ్చు కృష్ణభక్తి ప్రధానమైన వ్రతము. ఇది వేరు వేరు ప్రాంతములందును వెనుక ముందు ఆచరింపబడు ప్రసిద్ధ వ్రతముగా చెప్పబడినది. ముందురోజు నియమముగా కార్తీక అమావాస్య లేదా సూర్యుడు ధనస్సురాశిలో ప్రవేశించుటకు ముందురోజు, శుచియై వస్త్రములను నీళ్ళలో పిండి ఆరవేసుకొని ఆ రాత్రి ఉపవాసము చేయవలెను. మార్గశిరము (ధనుర్మాసం) ప్రవేశించిననాటి ప్రాతఃకాలమున భక్తితో నదీ తీరమునకేగి, కన్యస్నానము చేసి పిండి ఆరవేసిన వస్త్రములను ధరించవలెను.

దేహశుద్ధి ఆచమనము చేసి దేశ కాల స్మరణములతో ఈ క్రింది విధముగా సంకల్పము చేయాలి.

హేదేవి జగతాం మాతః సృష్టి స్థిత్యంతకారిణి ।
నంద గోపసుతం కాంతమస్మభ్యం దేహి సువ్రతే ॥

ఓ దేవీ! జగన్మాతా! సృష్టి స్థితిలయములు చేయుదానా! భక్త పాలనమను మంచి వ్రతము గలదానా! నందగోపుని సుతుడైన శ్రీకృష్ణుని మాకు కాంతునిగామ్ము. (శ్రీకృష్ణుడు అంటే భాగవత ప్రథమ స్కంధంలో సత్యం పరం ధీమహి అని శుక మహర్షి అన్నారు. సత్య స్వరూపుడగు పరమాత్మను ధ్యానించుచున్నాను. సత్యస్వరూపుడైన శ్రీకృష్ణుని పొందగలిగితే జన్మ మృత్యుజరా వ్యాధి నుండి జీవుడు అనంత చైతన్యంలో లీనమగును. అదే జీవుని పరమ లక్ష్యం).

ఒక కలశమును వేదిక మీద స్థాపించి దానిమీద 1.గణేశుని, 2.సూర్యుని, 3.అగ్నిని, 4.నారాయణుని, 5.శివుని, దుర్గను ఆవాహనము చేయవలెను.

1. గణేశుడు :- అగచ్ఛత్వం జగన్నాథ సురాసుర నమస్కృత ।
అనాథనాథ సర్వజ్ఞ విఘ్నరాజ కృపాంకురు ॥
ఓం విఘ్నేశ్వరాయ నమః, ఆవాహయామి.

2. సూర్యుడు :- ఆవాహయే జగన్నాధం భాస్కరం విశ్వరూపిణిమ్ ।
రవివారాది దైవత్వం భాస్కరం పూజయామ్యహం ॥
ఓం హ్రాం ఓం మిత్రాయ నమః ఆవాహయామి.



3. అగ్ని :- స్వస్తి శ్రద్ధాం మేధాం యశః ప్రజ్ఞాం విద్యాం బుద్ధిం శ్రీయం బలమ్।
ఆయుష్యం తేజ ఆరోగ్యం దేహియే హవ్యవాహన ॥

4. నారాయణుడు :- ఆవాహయామి దేవేశం శ్రీపతిం శ్రీధరం హరిమ్ ।
శ్రీవత్స వక్షసం లోలం నీలోత్పల దళం శివమ్ ॥
శ్రీ నారాయణాయ నమః ఆవాహయామి.

5. శివుడు :- ఆగచ్ఛ మృత్యుంజయ చంద్రమౌళే వ్యాఘ్రాజినాలంకృత శూలపాణే।
స్వభక్త సంరక్షణ కామధేనో, ప్రసీద సర్వేశ్వర పార్వతీశ ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆసనం సమర్పయామి.

6. దుర్గ :- కరుణారస సంపూర్ణాం అరుణాయుత లోచనామ్ ।
చరణాశ్రయ సద్భక్తాం దేవీ మావాహ మామ్యహమ్ ॥
శ్రీ దుర్గా దేవ్యై నమః ఆవాహయామి.

ఆవాహనము చేసి, ఆ ఆర్గురు దేవతలను పంచోపచారములతో పూజించి వ్రతమా చరించవలెను.

## పంచోపచారములు

| | | | | |
|---|---|---|---|---|
| 1. | లం | - | పృథివీ తత్త్వాత్మనే | గంధం పరికల్పయామి |
| 2. | హం | - | ఆకాశతత్త్వాత్మనే | పుష్పం పరికల్పయామి |
| 3. | యం | - | వాయుతత్త్వాత్మనే | ధూపం పరికల్పయామి |
| 4. | రం | - | వహ్నితత్త్వాత్మనే | దీపం పరికల్పయామి |
| 5. | వం | - | అమృతతత్త్వాత్మనే | అమృత నైవేద్యం పరికల్పయామి |
| | సం | - | సర్వతత్త్వాత్మనే | తాంబూలాది సర్వోపచారాన్ సమర్పయామి |

కలశము దిగువ భాగమున చతురస్రాకారముగ వెడల్పుగల ఇసుక తిన్నె చేసి, దానిపై పది భుజములతో దుర్గాదేవి బొమ్మను (చిత్రపటము) నిర్మించి చందనము, అగురు, కస్తూరి, కుంకుమపొడితో చక్కగా అలంకరించి స్థాపించవలెను. ఆ దేవి నుదుట సింధూరముతో తిలకమునలంకరించి, ఆ దిగువన చందనముతో చంద్రరేఖ వ్రాయవలెను. దేవిని క్రింది మంత్రముతో ధ్యానించి, ఆవాహన చేసి షోడశోపచారములతో పూజ చేయవలెను.

## దేవీ స్తుతి

హే గౌరి శంకరార్ధంగి యధాత్వం శంకర ప్రియే ।
తథామాంకురు కళ్యాణి కాంతకాంతాం సుదుర్లభాం ॥

శివాం శివప్రియాం శైశాం శివవక్షః స్థలస్థితాం ।
ఈషద్ధాస్య ప్రసన్నాస్యాం సుప్రతిష్ఠాం సులోచనాం ॥
నవయౌవన సంపన్నాం రత్నభరణ భూషితాం ।
రత్నకేయూర రత్ననూపుర భూషితాం ॥
రత్నకుండల యుగ్మేన గండస్థల విరాజితాం ।
మాలతీ మాల్య సంసక్త కబర భ్రమరాన్వితాం ॥
సింధూర తిలకం చారు కస్తూరీ బిందునా సహ ।
వహ్ని శుద్ధాం శుకాం రత్న కిరీటాం సుమనోహరాం ॥
మణీంద్రసార సంసక్త రత్నమాలా సముజ్జ్వలాం ।
పారిజాత ప్రసూనానాం మాలాజాలాను లంబితాం ॥
సుపీన కఠిన శ్రోణీం భిభ్రతీం చ స్తనానతాం ।
నవమౌవన భారే ఘూదీషన్నమ్రాం మనోహరాం ॥
బ్రహ్మాదిభి స్తూయమానాం సూర్యకోటి సమప్రభాం ।
పక్వ బింబాధ రోష్ఠించ చారు చంపక సన్నిభాం ॥
ముక్తా పంక్తి వినింద్యైక దంతరాజి విరాజితాం ।
ముక్తి కామప్రదాం దేవీం శరచ్చంద్ర ముఖీం భజే ॥

వ్రతము చేయు వ్యక్తి ఇట్లు ధ్యానించి, దేవి శిరస్సు మీద పుష్పముంచి మరల నొక పుష్పమును తీసుకొని మరల పూజనారంభించవలెను.

## షోడశోపచారముల పూజ

1. ధ్యానం :- జయదేవి సమస్త శరీరధరే జయచంద్ర దివాకర వక్త్రవరే ।
జయ మహిషవిమర్ధిని శూలకరే జయదేవి పితామహవిష్ణునతే ॥
ఓం దుర్గా దైవ్యే నమః ధ్యానం సమర్పయామి.

2. ఆవాహనం :- కరుణారస సంపూర్ణాం అరుణాయుత లోచనామ్ ।
చరణాశ్రయ సద్భక్తాం దేవీమావాహయామ్యహమ్ ॥
శ్రీ దుర్గాదేవ్యై నమః ఆవాహయామి.

3. ఆసనం :- ఏహిదేవి గృహిణేశి రత్న సింహాసనం శుభం ।
చంద్రకాంత మణిస్తంభం సౌవర్ణం సర్వసుందరమ్ ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమః, రత్న ఖచిక సింహాసనం సమర్పయామి.

4. పాద్యం :- ఈశాది సేవసంసేవ్యే భవ్యే పాద్యం శుభప్రదౌ ।
గంగాది సరిదానీతం సంగృహాణ సురేశ్వరి ॥
శ్రీ దుర్గా దేవ్యై నమః పాదయో పాద్యం సమర్పయామి.



5. అర్ఘ్యం :- లక్ష్మీవాణీ ముఖాసేవ్యే దేవి దేవేశ వందితే ।
గృహాణార్ఘ్యం మయాదత్తం ప్రణవార్ధ స్వరూపిణీ ॥
ఓం దుర్గా దేవ్యై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

6. ఆచమనీయం :- హ్రీంకార రూపలలితే సర్వభక్తాభి వందితే ।
గృహాణాచమనం దేవి మయాదత్తం మహేశ్వరి ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

7. పంచామృతం :- పార్వతీ భగవత్యంబ క్షమాశీలే పరాత్పరే ।
శుద్ధ సత్వ స్వరూపేచ కోపాది పరివర్జితే ॥
ఓం శ్రీ దుర్గాదేవ్యై నమః పంచామృత స్నానం సమర్పయామి.

8. స్నానం :- మహేశ్వరీ మహామాయే హరిదశ్యాది సేవితే ।
సువర్ణ కలశానీతైః శీతైస్స్నాహి జలైశ్శుభైః ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.

9. వస్త్రం :- సకార రూపే సర్వేశి సర్వహన్త్రీ సనాతనే ।
సౌవర్ణాంచల సంయుక్తం వస్త్ర యుగ్మంచ ధారయ ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

10. యజ్ఞోపవీతం :- కకారార్ధే కాలహంత్రీ కామతార్ధ ప్రదాయినీ ।
యజ్ఞోపవీతం దేవేశి స్వీకురుష్వ మయార్పితమ్ ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

11. చందనం :- హకారార్ధే హంసగతే హాటకాభరణోజ్వలే ।
చందనం ప్రతి గృహ్ణీష్వ సుగంధ ద్రవ్యమిశ్రితం ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః దివ్యశ్రీ చంద్రనం ధారయామి.

అక్షతలు :- లకారాఖ్యే లతాపూజ్యే లయస్థిత్యుద్భవేశ్వరి ।
అక్షతాన్ దివ్యాన్దేవి గృహాణ కరుణాకరీ ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః అక్షతాన్ సమర్పయామి.

హరిద్రము :- (పసుపు) హరిద్రాచమయానీతం దేవి కళ్యాణ దాయినీ ।
సౌభాగ్యవర్ధనీం నిత్యం గృహాణ శివవల్లభే ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః హరిద్రాం సమర్పయామి.

కుంకుమ :- కుంకుమం శోభనం దివ్యం సర్వదా మంగళ ప్రదం ।
గృహాణేదం మహాదేవీ శాంతిరస్తు సదామమ ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః కుంకుమం సమర్పయామి.

వనమాల :- మాలతీ మల్లికాదీని నవాని కుసుమానిచ ।
మహాదేవి ప్రయచ్ఛామి మాలాంతాం ప్రతిగృహ్యతామ్ ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః వనమాలా సమర్పయామి.

12. పుష్పం :- హ్రీంకార కుండాగ్ని శిఖే హ్రీంకార శశి చంద్రికే ।
కుందమందార పుష్పాఘం గృహాణేశ్వరి భాస్వరే ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః పుష్పై పూజయామి.

## అథాంగ పూజ

| | |
|---|---|
| ఓం దుర్గాయైనమః | పాదౌ పూజయామి |
| ఓం గిరిజాయై నమః | గుల్భౌ పూజయామి |
| ఓం అపర్ణాయై నమః | జానునీ పూజయామి |
| ఓం హరప్రియాయై నమః | ఊరూ పూజయామి |
| ఓం పార్వత్యై నమః | కటిం పూజయామి |
| ఓం ఆర్యాయై నమః | నాభిం పూజయామి |
| ఓం జగన్మాత్రే నమః | ఉదరం పూజయామి |
| ఓం మంగళాయై నమః | కుక్షిం పూజయామి |
| ఓం శివాయై నమః | హృదయం పూజయామి |
| ఓం మహేశ్వర్యై నమః | కంఠం పూజయామి |
| ఓం విశ్వవంద్యాయై నమః | స్కంధౌ పూజయామి |
| ఓం కాళ్యై నమః | బాహూ పూజయామి |
| ఓం ఆద్యాయై నమః | హస్తౌ పూజయామి |
| ఓం వరదాయై నమః | ముఖంపూజయామి |
| ఓం సువణ్యై నమః | నాసికం పూజయామి |
| ఓం కమలాక్ష్యై నమః | నేత్రౌ పూజయామి |
| ఓం అంబికాయై నమః | శిరః పూజాయామి |
| ఓం దేవ్యై నమః | సర్వాణ్యం గాని పూజయామి. |



## శ్రీ దుర్గా అష్టోత్తర శతనామావళి

1. ఓం హ్రీంకార్యై నమః
2. ఓం వాణ్యై నమః
3. ఓం కళ్యాణ్యై నమః
4. ఓం రుద్రాణ్యై నమః
5. ఓం రమాయై నమః
6. ఓం ఓంకార రూపిణ్యై నమః
7. ఓం గణాన్యై నమః
8. ఓం గానప్రియాయై నమః
9. ఓం కిలాయాన్యై నమః
10. ఓం మహామాయాయై నమః
11. ఓం మాతంగిన్యై నమః
12. ఓం క్రీం కిల్యై నమః
13. ఓం వరావరేణ్యాయై నమః
14. ఓం ఓంకార సదనాయై నమః
15. ఓం సర్వాణ్యై నమః
16. ఓం శారదాయై నయః
17. ఓం సత్యాయై నయః
18. ఓం క్రౌం కవచాయై నమః
19. ఓం ముఖ్యమంత్రాధిదేవతాయై నమః
20. ఓం దేవ్యై నమః
21. ఓం శ్రీం కిలాకార్యై నమః
22. ఓం విద్యాంగ్యై నమః
23. ఓం మాతృకాయై నమః
24. ఓం మాన్యాయై నమః
25. ఓం శాంకర్యై నమః
26. ఓం ఈశాన్యై నమః
27. ఓం గిరిజాయై నమః
28. ఓం గీర్వాణ పూజితాయై నమః
29. ఓం గౌర్యై నమః
30. ఓం గుహజనన్యై నమః
31. ఓం పరనాదబిందుమందిరాయై నమః
32. ఓం మనోంబుజహంసాయై నమః
33. ఓం వరదాయై నమః
34. ఓం వైభవాయై నమః
35. ఓం నిత్యముక్తాయై నమః
36. ఓం నిర్మలాయై నమః
37. ఓం నిరావరణాయై నమః
38. ఓం శివాయై నమః
39. ఓం శాంతాయై నమః
40. ఓం కాంతాయై నమః
41. ఓం ధరణ్యై నమః
42. ఓం ధర్మనుగత్యై నమః
43. ఓం సావిత్ర్యై నమః
44. ఓం గాయత్ర్యై నమః
45. ఓం విరజాయై నమః
46. ఓం విశ్వాత్మికాయై నమః
47. ఓం విధూత పాపవ్రాతాయై నమః
48. ఓం శరణహితాయై నమః
49. ఓం సర్వమంగళాయై నమః
50. ఓం సచ్చిదానందాయై నమః
51. ఓం వరసుధాకారిణ్యై నమః
52. ఓం చండ్యై నమః
53. ఓం చండీశ్వర్యై నమః
54. ఓం చతురాయై నమః
55. ఓం కాళ్యై నమః
56. ఓం కౌమార్యై నమః
57. ఓం కుండల్యై నమః
58. ఓం కుటిలాయై నమః

59. ఓం బాలాయై నమః
60. ఓం భైరవ్యై నమః
61. ఓం భవాన్యై నమః
62. ఓం చాముండాయై నమః
63. ఓం మూలాధారాయై నమః
64. ఓం మనువంద్యాయై నమః
65. ఓం ముని పూజ్యాయై నమః
66. ఓం పిండాండమాయయై నమః
67. ఓం చండికాయై నమః
68. ఓం మండలత్రయ నిలయాయై నమః
69. ఓం దుర్గాయై నమః
70. ఓం ఫణికుండలాయై నమః
71. ఓం మహేశ్వర్యై నమః
72. ఓం మనోన్మన్యై నమః
73. ఓం జగన్మాత్రే నమః
74. ఓం ఖండశశిమండనాయై నమః
75. ఓం మృడాయై నమః
76. ఓం పార్వత్యై నమః
77. ఓం పరమచండకరమూర్త్యై నమః
78. ఓం విమలాయై నమః
79. ఓం విఖ్యాతాయై నమః
80. ఓం మధుమత్యై నమః
81. ఓం ముఖ్యమహనీయాయై నమః
82. ఓం సుమతయే నమః
83. ఓం సులలితాయై నమః
84. ఓం హైమవత్యై నమః
85. ఓం భావ్యై నమః
86. ఓం భోగార్థై నమః
87. ఓం కమలాయై నమః
88. ఓం కాత్యాయిన్యై నమః
89. ఓం కరాళ్యై నమః
90. ఓం త్రిపుర విజయాయై నమః
91. ఓం దయాయై నమః
92. ఓం దయారసపూరితాయై నమః
93. ఓం అమృతాయై నమః
94. ఓం అంబికాయై నమః
95. ఓం అన్నపూర్ణాయై నమః
96. ఓం అశ్వారూఢాయై నమః
97. ఓం శమాయై నమః
98. ఓం శ్రద్ధాయై నమః
99. ఓం సింహవాహిన్యై నమః
100. ఓం శుభకలాపాయై నమః
101. ఓం సుప్రమదాయై నమః
102. ఓం పావన ప్రదాయై నమః
103. ఓం పాశదాయై నమః
104. ఓం పరబ్రహ్మ్యై నమః
105. ఓం ఉమాయై నమః
106. ఓం సహజాయై నమః
107. ఓం సుముఖ్యై నమః
108. ఓం మహాదేవ్యై నమః

**ఓం దుర్గా దైవ్య నమః నానావిధ పరిమళ పత్ర పుష్పాక్షి తాని సమర్పయామి.**

13. ధూపం :- సకారాఖ్యే సమరసే సకలాగమసంస్తుతే ।
ధూపం గృహాణ శ్రీదుర్గే పాపం నాశయ పాహిమామ్ ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః ధూపమాఘ్రాపయామి.



14. దీపం :- కకారిణి మహాదేవి కామేశ్వరి సుఖప్రదే ।
దీపం గృహాణ దేవేశి మయాదత్తం మహేశ్వరి ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః దీపం దర్శయామి.
ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

15. నైవేద్యం :- రౌద్రాయైచ నమోనిత్యై గౌర్యై ధాత్ర్యై నమో నమః ।
దుర్గాయై దుర్గసారాయై సారాయై సర్వకారిణే ॥
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం
భర్గోదేవస్య ధీమహి । ధియోయోనః ప్రచోదయాత్ ॥
సత్యం త్వర్తేన పరిషించామి । అమృతమస్తు
అమృతో పస్తరణమసి స్వాహా ।
ఓం ప్రాణయస్వాహా । ఓం అపానాయాస్వాహా । ఓం వ్యానాయ స్వాహా।
ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ స్వాహా ।
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి। అమృతాపిధానమసి
ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి
ముఖే ఆచమనీయం సమర్పయామి
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః నైవేద్యం నివేదయామి

16. తాంబూలం :- హ్రీంకార మూర్తే హ్రీంకార సౌధశృగ తపో ధకే ।
తాంబూలం దేవి లలితే గృహాణ కరుణాంకురు ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః తాంబూలం సమర్పయామి.

నీరాజనం :- హ్రైంకార రూపలలితే బాలే నీలాలకే శుభే ।
నీరాజనం గృహణేశి సర్వాభీష్ట ఫలప్రదమ్ ॥
ఓం దుర్గా దేవ్యై నమః ఆనంద మంగళ నీరాజనం దర్శయామి.

మంత్రపుష్పం :- క్లీంకార రూపే శ్రీ బాలే త్రిపురసుందరేశ్వరి ।
మంత్రపుష్పం మయాదత్తం గృహాణామర వందితే ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః మంత్రపుష్పాణి సమర్పయామి.

ప్రదక్షిణ :- ఓం హ్రీంకార క్రియ సంపుటేన మనునోపాస్యేత్రయా మౌళిభిః ।
వాక్యైర్లక్షతనో తవస్తుతి విధౌ కోవాక్ష మేతాంబికే ॥
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్సమర్పయామి.

పునఃపూజ :- ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః ఛత్రమాచ్ఛాదయామి
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః చామరం వీజయామి
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః నృత్యం దర్శయామి
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః గీతం శ్రావయామి
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః అశ్వాన్ ఆరోహయామి
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః గజాన్ ఆరోహయామి
ఓం శ్రీ దుర్గా దేవ్యై నమః సమస్త రాజోపచార, దేవోపచార, భక్త్యోపచార పూజాన్ సమర్పయామి.

క్షమా ప్రార్థన :- ఆవాహనం నజానామి నజానామి విసర్జనమ్ ।
పూజాం చైవ నజానామి క్షమ్యతాం పరమేశ్వరి ॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం సురేశ్వరి ।
యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తుతే ॥

అర్పణ :- నమోదేవ్యై మహాదేవ్యై శివాయై సతతం నమః ।
నమః ప్రకృత్యై భద్రాయై నియతాః ప్రణతాః స్మతామ్ ॥
అనేన ధ్యానావాహనాది షోడశోపచార పూజానేన భగవతీ సర్వాత్మికా
శ్రీ దుర్గాదేవి సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు.
మంత్రస్తు సామవేదోక్తో మాతయామః సబీజకః ।
ఓం శ్రీ దుర్గాయై సర్వవిఘ్న వినాశిన్యై నమః ॥

గోపికలు పఠించిన పై మంత్రము సామవేదమున చెప్పబడినది బీజాక్షర యుక్తము. ఒక జాములో ఫలము కూర్చునది. ఓం శ్రీ దుర్గాయై సర్వవిఘ్న వినాశిన్యై నమః అను ఈ మంత్రము పగడముల జపమాలతో రోజుకు వేయిమార్లు జపించి నమస్కారము చేయవలెను.

సర్వమంగళ మాంగల్యే సర్వకామప్రదేశివే ।
దేహిమే వాంఛితం దేవి నమస్తే శంకర ప్రియే ॥

సర్వమంగళములకు మంగళమైనదానా! సర్వకామములు ఇచ్చుదానా! శివ నామము రాలా! శంకర ప్రియురాలా! దేవీ నీకు నమస్కారము. ***(సశేషం...)***

"శరీర తత్త్వాన్ని అంగీకరిస్తున్న దృష్టి అజ్ఞానం. పరమాత్మతత్త్వాన్ని దర్శించడం జ్ఞానం. భౌతిక ప్రపంచంలో కూడా పరమాత్మ ఉంటాడు. కళ్ళజోడు కన్నులకే గాని చూడబడే వస్తువులకు కాదు !

**- శ్రీ మాస్టర్ ఇ.కె. ప్రసంగముల నుండి**



# సర్ప సమాచారము

**- శ్రీమతి వాడ్రేవు శారద**

**అసూయ కేన్సర్ వ్యాధి వంటిది.**

వసుధకు క్రిందుగా ఏడు పెద్ద లోకములు గలవు. అందు మహాతలమున నాగరాజులు నివసింతురు. వీరు కద్రువ పుత్రులు. కుహకుడు, తీక్షకుడు, సుషేణుడు, కాళియుడు వీరిలో ముఖ్యులు. మహాతలము క్రింద రసాతలము కలదు. రసాతలము క్రింద నాగలోక పతులుండు పాతాళము కలదు. వాసుకి, శంఖ కులిక, శ్వేత, ధనుంజయ, మహాశంఖ, ధృతరాష్ట్ర, శంఖచూడ, కంబల, అశ్వతర, దేవోపదత్తక అను నాగులు వీరిలో ప్రముఖులు. వీరిలో కొందరు ఐదు తలలతోను, ఏడు తలలతోను, పది తలలు, నూరు తలలు, వేయి పడగలు గల్గి, తమ ఫణి మణికాంతులతో పాతాళ మందలి చిమ్మ చీకట్లను తొలగింతురు. ఆదిశేషుని వేయి తలలపై భూమండల మంతయు నిల్చి యున్నది.

కశ్యపుని భార్యలలో వినత, కద్రువ లిరువురు క్షీరసాగరము నుండి ఉద్భవించిన ఉచ్ఛైశ్రవమును చూచి, ఆ అశ్వము యొక్క తోక నల్లగా వున్నదని కద్రువు, తెల్లగా నున్నదని వినత వాదించుకొనిరి. ఓడినవారు రెండవ వారికి దాస్యము చేయవలెనని పందెము వేసుకొనిరి. నాగమాత కద్రువ తన పుత్రులను శ్వేతాశ్వవాలమునకు చుట్టుకొనమని యనెను. వారాయ ధర్మమునకు అంగీకరించలేదు. కద్రువ జనమేజయుని సర్పయాగములో అగ్నికి వారందరూ ఆహుతులయ్యెదరని శపించెను. బ్రహ్మదేవుడు వాసుకికి ఇచ్చిన సలహా ప్రకారము తమ సోదరి జగత్కరువును, తపోనిధియగు జరత్కరునికిచ్చి వివాహము చేసెను. వీరి పుత్రుడు అస్తీకుడు. అతడు జనమేజయుని సర్పయాగమును విరమింపచేసి మాతుల వర్గమును రక్షించెను. వీరిలో వాసుకి, తక్షకుడు, కాళియుడు, మణిభద్రుడు, ఐరావతుడు, ధృతరాష్ట్రుడు, కర్కోటకుడు, ధనుంజయుడు ప్రముఖులు. పంచమ తిధి యందు బ్రహ్మదేవుడు సర్పములకు అస్తీకుని విషయము తెల్పెను. పంచమతిధినాడు నాగులకు గోక్షీర మిశ్రితమైన జలములో స్నానము చేయించిన (అభిషేకించిన) వానికి దేహశాంతి కలుగును.

నాగులలో అనంతుడు, కపిలుడు, తెల్లనివారు, బ్రహ్మసంభవులు, బ్రాహ్మణులు. శంఖుడు, వాసుకి, ఎఱ్ఱనివారు, అగ్నిసంభవులు, క్షత్రియులు. మహాపద్ముడు, తక్షకుడు కొంచెము పసుపువన్నె గలవారు, ఇంద్ర సంభవులు, వైశ్యులు. పద్ముడు, కర్కోటకుడు, నల్లనివారు, యమసంభవులు, శూద్రులు. శివుడు చెప్పిన విధముగ అనంతుని సూర్యగ్రహముగ, చంద్రుని వాసుకిగ, తక్షకుని కుజునిగ, బుధుని కర్కోటకునిగ, పద్ముని బృహస్పతిగ, శుక్రుని మహా

పద్మునిగ, కులిక, శంఖపాలు నిరువురిని శనైశ్చరుడుగ బ్రహ్మదేవుడు గ్రహములను నాగులుగ సృష్టించెను.

పంచమ తిధులలో పాలు, పాయసము నైవేద్యముతో నాగులను పూజించవలెను. శ్రావణమాస శుక్ల పక్ష పంచమ దినమున ద్వారమున కిరువైపుల ఆవుపేడతో సర్పాకృతులను లిఖింపవలెను. పెరుగు, గఱిక, అక్షతలు, దర్భ, గంధము, పుష్పములు, వివిధములైన నైవేద్యములతో ఆ ద్వారమును పూజింపవలెను. భాద్రపద మాసమున శుక్లపంచమినాడు నలుపు లేక తత్తుల్య వర్ణములతో ద్వారమునకిరువైపుల నాగులను చిత్రించి, గంధ పుష్పములతోను, నేయి, పాయసము, గుగ్గులతోను పూజించవలెను. భాద్రపదమాసమున షష్ఠి తిధి పుణ్యప్రదమైనది, పాపము నశింపచేయునది, శివకరమైనది, శాంతినిచ్చునది. కుమారస్వామికి ప్రియమైనది. ఆనాడు పగలు గాని, రాత్రి గాని నూనె భుజింపకూడదు. ఆశ్వయుజశుద్ధ పంచమి తిధి యందు దర్భలతో నాగాకృతులను చేసి, గంధాదులతో పూజించవలెను. నేయి, పాలు, నీరములతో అభిషేకింపవలెను. గోధుమపిండి పాలతో తడిపి చేసిన భక్ష్యములను నైవేద్యమీయవలెను. కార్తీక శుక్ల షష్ఠి తిధి కుమారస్వామికి ప్రియమైన తిధి. ఆ తిధి రోజునే దేవసేనకు అధిపతి యయ్యెను. షష్ఠినాడు వుపసించి, దక్షిణ ముఖముగా కార్తికేయునకు అర్ఘమిచ్చి మంత్రములతో, పెరుగు, నేయి, ఉదకము, పూలు మొదలయిన వానితో పూజింపవలెను. "సప్తర్షిదారజ! స్కంధ! స్వాహాపతి సముద్భవా! రుద్రార్కమాగ్నిజ! విభో! గాంగాగర్భ! నమోస్తుతే! ప్రీయతాం దేవసేనానీ, సంపాదయతు హృద్గతమ్". సప్తఋషుల భార్యల కుమారుడైన ఓ స్కంధా! అగ్ని సముద్భవా, రుద్రార్కమాగ్నిసంభవా! ప్రభో! గరిగ చేత గర్భమున ధరింపబడినవాడా! నీకు నమస్కారము. దేవసేనానియగు కుమారస్వామి మనోరధమును పూర్తిచేయుగాక! అని ప్రార్ధించి, బ్రాహ్మణునికి భోజనము పెట్టవలెను. పగలు పండ్లు మాత్రము తిని, రాత్రి భోజనము చేయవలెను. బ్రహ్మచర్యముతో రాత్రి నేలపై పరుండ వలెను. అట్లు ఆచరించిన వారికి సకలవాంఛాసిద్ధి, ధైర్యము, సంతోషము, రాజ్యము, రోగములు లేని దీర్ఘాయువు లభించును.

సర్పములలో అరువది నాలుగు జాతులు కలవు. వానిలో ఇరువదియెనుమిది జాతులు భూమిపై కనబడుచుండును. పాములు జ్యేష్ఠ ఆషాఢ మాసములలో సంగమించును. వర్ష ఋతువు నాలుగు మాసములు సర్పిణి గర్భము ధరించును. కార్తీక మాసమందు రెండు వందల నలుబది గ్రుడ్లు పెట్టును. తాను పెట్టిన గ్రుడ్లలో మూడు భాగములు తినివేయును. ఆరుమాసములు పొదిగిన పిదప ఆ గ్రుడ్లు పగిలి పిల్లలు బయటకు వచ్చును. బంగారు వన్నె అండము నుండి మగపాము, మొగలిపూవు రంగులో నున్న గ్రుడ్ల నుండి ఆడపాములు, దిరిసెను పువ్వు వర్ణము కలిగిన అండముల నుండి నపుంసక సర్పములు జన్మించును.



సర్పముల ఆయుః ప్రమాణము నూట యిరువది సంవత్సరములు. దాని మరణము 1.నెమలి, 2.మనుష్యులు, 3.చకీర పక్షి, 4.ఆవు గేదె మొదలయినవాని గిట్టలు, 5.పిల్లి, 6.ముంగిస, 7.పంది, 8.తేలు వలన సంభవించును. ఇరువదియైదు దినములలో కాటు వేయగానే ప్రాణము తీయు సమర్ధత వచ్చును. పుట్టిన ఆరుమాసములకు కుబుసమును వదలిపెట్టును. పాముకు ఆవురోమమంత సూక్ష్మములైన రెండువందల నలువది పాదములుండును.

పాముకు కోఱలలో ఎప్పుడును విషముండదు. కుడికన్ను సమీపమున విష స్థానముండును. కోపించిన సర్పమునకు అచ్చటి నుండి విషము నెత్తికెక్కును. అటు నుండి నరములలోనికి ప్రాకి నాడులలోనికి ప్రవహించును. నాడుల నుండి కోఱలలోనికి వచ్చి కాటులో విడుదల చేయబడును. పాము 1.తనను ఆక్రమించినప్పుడు, 2.పూర్వవైరముచేత, 3.భయపడినప్పుడు, 4.మదించినప్పుడు, 5.ఆకలిగొనియున్నప్పుడు, 6.విషమతిశయించినప్పుడు, 7.తన సంతానమును రక్షించుకొనుటకు, 8.కాలచోదితమైన కాటు వేయును.

సర్ప దష్టులకు నీయవలసిన ఔషధములు శ్రీ భవిష్య పురాణములో వివరింపబడినవి.

"ఓం కురు కుల్లే ఫట్ స్వాహా" అను మంత్రము నుచ్చరించినచో అచ్చట సర్పములు నిషేధింపబడును.

(శ్రీ భవిష్య మహాపురాణము - శ్రీదేవీ భాగవతముల నుండి గ్రహించబడినది)


**1. మాతృ ఆశ్రమం**
శాంతి ఆశ్రమము
తోటపల్లి కొండలు, పిన్ : 533446
వయా శంఖవరం, తూ॥గో॥ జిల్లా
ఫోన్ : 7382009962
e-mail : srisanthiashram@gmail.com

**2. విశాఖ శాఖ : శాంతి ఆశ్రమము**
లాసన్స్‌బే, పెదవాల్తేరు - 530 017
విశాఖపట్నం, ఫోన్ : 0891-2538689
e-mail : srisanthiashramvsp @gmail.com

**3. విశ్వశాంతి క్షేత్రం**
కైలాసగిరి,
విశాఖపట్నం

**4. కోటగిరి శాఖ**
పీస్ సెంటర్,
డార్‌మోనా రోడ్, కోటగిరి-643217
నీలగిరి జిల్లా, తమిళనాడు
ఫోన్ : 04266-271945
e-mail : vsvmsktg@yahoo.in
vsvmsktg@gmail.com

**5. కాకినాడ శాఖ**
శాంతి ఆశ్రమము, అశోక్ నగర్,
కాకినాడ-533 004,
తూ॥గో॥ జిల్లా.

**6. పిఠాపురం శాఖ**
స్టువర్టుపేట,
పిఠాపురం - 533 450.

website : www.srisantiashram.org.in

విజ్ఞప్తి !

# గో సంరక్షణ ప్రాంగణ అభివృద్ధి - గోశాల పునర్నిర్మాణము

దివ్యాత్మ స్వరూపులకు ప్రణామములు...

పూజ్యశ్రీ ఓంకారస్వామి స్థాపించిన గోశాలలో రమారమి, 60 గోవులు, 15 దూడలు, 7 గిత్తలు సంరక్షింపబడుచున్నవి. గోఘృతంతో నిత్య ప్రణవ హోమం నిర్వహించబడుచున్నది. గురుకుల బాలబాలికలకు, ఆశ్రమవాసులకు గో క్షీరము వినియోగించబడుచున్నది.

ప్రస్తుతం ఉన్న గోశాలలు శిధిలావస్థకు రావడమే కాకుండా, గోవుల సంఖ్య పెరుగుట వలన వాటికి సరైన సౌకర్యముతో కూడిన ఆవాసము కల్పించలేకపోతున్నాము. ఈ పరిస్థితి వాటి అనారోగ్యమునకు కూడా హేతువు అగుచున్నది.

అందువలన, వాటికి పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన మరియు ఆరోగ్యకరమైన పరిసరాలు, వాతావరణము ఏర్పాటు చేయుట ఎంతైనా ఆవశ్యకమని భావించి, పూజ్యశ్రీ మాతాజీ అన్ని వసతులతో కూడిన "గో సంరక్షణ ప్రాంగణ అభివృద్ధి మరియు గోశాల పునర్నిర్మాణము" చేపట్టవలెనని సంకల్పించినారు.

దీని నిమిత్తం ప్రస్తుతం వున్న పురాతన గోశాలలను తొలగించి, రమారమి ఒక అర ఎకరము స్థలములో సువిశాల గో సంరక్షణ ప్రాంగణము అభివృద్ధి చేయుటకు మొదటి దశగా నిర్మాణ కట్టడాల యొక్క ఆకృతులను ప్రాథమిక అంచనాలను (Designs & Estimations) తయారు చేయించుట జరిగింది. వాటి వివరములు ఆశ్రమ శ్రేయోభిలాషులు మరియు దాతల అవగాహన మరియు సమాచారము కొరకు ఇచ్చట ప్రచురించడమైనది.


ఈ బృహత్కర నిర్మాణంలో భాగస్వాములు కాదలచిన ఆశ్రమ భక్తులు, ఔత్సాహిక దాతలు వారి విరాళములు ధనరూపంలో లేదా డి.డి./చెక్కు ద్వారా శ్రీ శాంతి ఆశ్రమం పేరున పంపగలరని విజ్ఞప్తి. మీ విరాళములకు సెక్షన్ 80జి ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు కలదు.

**ఓం తత్‌సత్**

గురుసేవలో

**- వినమ్రానంద సరస్వతి**







GENERAL LAYOUT PLAN OF PROPOSED GOSAMRAKSHANA PROJECT

SANTHI ASHRAMAM THOTAPALLI HILLS

SHANKAVARAM E.G.DIST




PROPOSED GOSAMRAKSHANA PROJECT@ SHANTHI ASHRAMAM

THOTAPALLI HILLS . SANKAVARAM

LEFT CORNER VIEW

# గో సంరక్షణ పథకం - ప్రాథమిక అంచనా వివరములు

| | | |
|---|---|---|
| 1. | పురాతన గోశాలలను నిర్మూలించి స్థలము చదును చేయుట మొదలగు పనులు | రూ. 50,000/- |
| 2. | గోవులకు షెడ్డుల నిర్మాణం (4 నెం॥) ఒక్కొక్కటి రూ. 5.00 లక్షల చొప్పున | రూ. 20,00,000/- |
| 3. | దూడలకు షెడ్డు నిర్మాణం (1 నెం॥) | రూ. 1,00,000/- |
| 4. | గోమాతలకు నిత్యపూజలు, ప్రదక్షిణ చేయుటకు నిర్మించదలచిన అందమైన వృత్తాకార గో ప్రదక్షిణ శాల (RCC కట్టడం) | రూ. 6,50,000/- |
| 5. | పశుగ్రాసం మరియు సంబంధిత వస్తువులను పొందుపరచుటకు స్టోర్ రూమ్ | రూ. 1,50,000/- |
| 6. | పరిశుభ్రమైన వసతులతో కూడిన గోవుల ప్రసూతి గది | రూ. 1,50,000/- |
| 7. | గోవులు సేద తీరు ప్రాంగణ అభివృద్ధి మరియు గోవులకు మంచినీటి తొట్టె నిర్మాణం | రూ. 50,000/- |
| 8. | ప్రాంగణ వెలుపలి రహదారుల నిర్మాణం | రూ. 1,00,000/- |
| 9. | ప్రాంగణ లోపలి రహదారుల నిర్మాణం | రూ. 50,000/- |
| 10. | నీటి సరఫరా మరియు మురికి నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు కొరకు | రూ. 2,50,000/- |
| 11. | విద్యుద్దీకరణ ఏర్పాటు కొరకు | రూ. 1,00,000/- |
| 12. | ప్రాంగణ ప్రహరీ గోడ నిర్మాణం, ఫెన్సింగ్ మరియు గేట్స్ నిమిత్తం | రూ. 2,50,000/- |
| 13. | ఇతర సంబంధిత చిన్న చిన్న పనుల కొరకు | రూ. 1,00,000/- |
| | **మొత్తం అంచాన విలువ** | **రూ. 40,00,000/-** |



# వార్తలు

**తేది. 15-8-2017 :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శాంతి గురుకుల పాఠశాలలో స్వామిని వినమ్రానంద వారిచే పతాకావిష్కరణ గావించబడినది. తదుపరి స్వాతంత్ర్య సమరంలోని కొన్ని అంశాల మీద ఉపన్యాసములు ఇవ్వబడినవి. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చిరి.

**తేది. 28-8-2017 :** బ్రహ్మీలీన పూజ్యశ్రీ చిదానంద స్వామి 9వ ఆరాధన సందర్భముగా చిదానంద వారి పాదుకా పూజ మరియు అష్టోత్తర శతనామార్చన బ్రహ్మచారిణి అపరాజిత వారిచే చేయబడినది. సాయంత్రం సత్సంగములో స్వామీజీ జీవిత విశేషాలను బ్రహ్మచారి హరిహర సుబ్రహ్మణ్యం గారు, శ్రీ గొల్లప్రోలు నాగేశ్వరరావు గారు చెప్పారు. వృద్ధులకు అన్నదానము, సంభావన కూడ ఇవ్వడం జరిగినది.

**తేది. 8-9-2017 :** బ్రహ్మీలీన పూజ్యశ్రీ శివానందుల వారి పుట్టినరోజు సందర్భంగా పాదుకా పూజ మరియు అష్టోత్తర శతనామార్చన నిర్వహించబడినది.

**తేది. 24-9-2017 :** బ్రహ్మీలీన పూజ్యశ్రీ చిదానందుల వారి జన్మదిన సందర్భంగా స్వామివారికి పాదుకా పూజ మరియు అష్టోత్తర శతనామార్చన నిర్వహించబడినది.

కాకినాడ శాఖలో విశేషంగా కుష్ఠురోగులకు అన్నదానం జరిగినది. మాతృ ఆశ్రమంతోపాటు విశాఖ శాఖలో కూడ ఈ కార్యక్రమం, అన్నదానం జరుపబడినది.

బ్రహ్మీలీన పూజ్యశ్రీ స్వామి చిదానంద వారి జన్మతేది 24న ప్రతినెల వలె ఈ నెల కూడ మాతృ ఆశ్రమం, పిఠాపురం, కాకినాడ, విశాఖపట్నం, కోటగిరి శాఖలలో వృద్ధులకు బియ్యం, పప్పు వితరణ కావించబడినది.

# దైవసాయుజ్యము

1) కోయంబతూరు వాస్తవ్యులు, శాంతి ఆశ్రమ కోటగిరి భక్తులు శ్రీ ప్రతాప్ గారి భార్య శ్రీమతి కమల గారు తేది. 24-7-2017న దైవసాయుజ్యం పొందిరి.
2) హైదరాబాద్ వాస్తవ్యులు, శాంతి ఆశ్రమ శ్రేయోభిలాషులు శ్రీ త్రిపురనేని లక్ష్మీ ప్రసాద్ గారి భార్య శ్రీమతి నిర్మల గారు తేది. 18-8-2017న దైవసాయుజ్యం పొందిరి.
3) కోయంబత్తూరు వాస్తవ్యులు, శాంతి ఆశ్రమ భక్తులు శ్రీమతి రేణుక గారి భర్త శ్రీ అశోక్ కుమార్ గారు తేది. 19-8-2017న కోయంబత్తూరులో దైవసాయుజ్యం పొందిరి.

పై వారందరి ఆత్మశాంతి కోరుతూ మృత్యుంజయ మహా మంత్రము, శాంతి ప్రార్థన ఆశ్రమ వాసులచే చేయబడినది. అన్నదానము చేయబడినది.

## శాశ్వత అన్నదాన పథకము

1. రూ. 5,000-00 శ్రీ ఎన్.ఎస్.పి. వర్మ గారు, హైదరాబాద్
వీరి కుమారుడు చి॥ సూర్య నషవర్మ గారి పుట్టిన రోజు సందర్భముగా
2. రూ. 10,000-00 శ్రీ యిర్రంకి వేంకటేశ్వర స్వామి గారు హైదరాబాద్
వీరి తల్లిగారు కీ॥శే॥ యిర్రంకి సావిత్రి గారి జ్ఞాపకార్థం
3. రూ. 25,000-00 శ్రీమతి కొండూరి సరళ గారు, సికింద్రాబాద్
వీరి భర్త కీ॥శే॥ కొండూరి సత్యనారాయణమూర్తి గారి జ్ఞాపకార్థం
4. రూ. 5,000-00 శ్రీ నుదురుపాటి శంకర్ గారు, హైదరాబాద్
వీరి పుట్టినరోజు సందర్భముగా అన్నదానము
5. రూ. 10,000-00 శ్రీ ఏడిద వెంకట విజయ గారు, హైదరాబాద్
వీరి అక్కగారు కీ॥శే॥ ఏడిద యిందిర గారి జ్ఞాపకార్థం
6. రూ. 10,000-00 శ్రీ చల్లపల్లి రామచంద్రరావు గారు, హైదరాబాద్
వీరి పుట్టిన రోజు సందర్భముగా
7. రూ. 5,000-00 శ్రీ వి.వి. నాగేశ్వరరావు గారు, సికింద్రాబాద్ వీరి పుట్టినరోజు సందర్భముగా
8. రూ. 10,000-00 శ్రీ ఆదిరాజు సత్యనారాయణ గారు, హైదరాబాద్
వీరి పుట్టినరోజు సందర్భముగా
9. రూ. 5,000-00 శ్రీ యస్. విశ్వనాథన్ గారు, సికింద్రాబాద్ వీరి పుట్టినరోజు సందర్భముగా
10. రూ. 5,000-00 చి॥ వై.సాయి కిరణ్ గారు, S/o. శ్రీ వై.వి.జి.యస్.కె. రాజు గారు,
శ్రీమతి జ్యోతి గార్లు, విశాఖపట్నం ఒక రోజు అన్నదానం
11. రూ. 1,120-00 శ్రీ డి.వి.ఆర్. ఆంజనేయులు గారు, విశాఖపట్నం, అన్నదానం నిమిత్తం
12. రూ. 5,000-00 శ్రీ సి.యస్. శాస్త్రి గారు, బిలాస్‌పూర్, వీరి తల్లిగారు
కీ॥శే॥ చాడ రామలక్ష్మి గారి ఆత్మశాంతి కోరుతూ
13. రూ. 10,000-00 శ్రీ చిన్ని రతన్ కుమార్ గారు, విశాఖపట్నం, వీరి తాత గారు
కీ॥శే॥ శ్రీ రామరాజు (బుచ్చిబాబు) గారు మరియు నానమ్మ
కీ॥శే॥ శ్రీమతి చిన్ని రత్నావతి గార్ల జ్ఞాపకార్థము
14. రూ. 50,000-00 శ్రీ టి.యల్. ప్రసాద్ గారు, హైదరాబాద్, వీరి భార్య
కీ॥శే॥ శ్రీమతి టి. నిర్మల గారి జ్ఞాపకార్థం, ఆత్మశాంతి కోరుతూ అన్నదానం
15. రూ. 5,000-00 శ్రీమతి మంతా సత్యవతి గారు, హైదరాబాద్, వీరి భర్త
కీ॥శే॥ మంతా చంద్రశేఖర శాస్త్రి గారి జ్ఞాపకార్థము
16. రూ. 5,000-00 శ్రీ తణుకు రామకృష్ణ జనార్దన్ గారు, శ్రీ శాంతి ఆశ్రమము,
వీరి కుమార్తె చి॥ మాధవి గారి జన్మదిన సందర్భముగా
17. రూ. 5,000-00 శ్రీ తణుకు రామకృష్ణ జనార్దన్ గారు, శ్రీ శాంతి ఆశ్రమం, వీరి కుమారుడు
చి॥ రశి శంకర్ గారి జన్మదిన సందర్భముగా
18. రూ. 5,000-00 శ్రీ తణుకు రామకృష్ణ జనార్దన్ గారు, శ్రీ శాంతి ఆశ్రమం, వీరి కుమారుడు
చి॥ శివ గారి జన్మదిన సందర్భముగా
19. రూ. 5,000-00 శ్రీమతి సి. కృష్ణాబాయి గారు, బెంగుళూరు,
కీ॥శే॥ సాధనాల జోగారావు గారి జ్ఞాపకార్థము



20. రూ. 5,000-00 శ్రీమతి సి. కృష్ణబాబు గారు, బెంగుళూరు,
కీ॥శే॥ చెన్నకేసుల గోకుల కృష్ణ గారి జ్ఞాపకార్థము
21. రూ. 5,000-00 శ్రీ తులసి బాలకృష్ణ గారు, హైరాబాద్, వీరి తండ్రి గారు
కీ॥శే॥ తులసి రామమూర్తి శాస్త్రి గారి జ్ఞాపకార్థము
22. రూ. 5,000-00 శ్రీ తులసి బాలకృష్ణ గారు, హైదరాబాద్, వీరి తల్లి గారు
కీ॥శే॥ తులసి వెంకట లక్ష్మీయమ్మ గారి జ్ఞాపకార్థము
23. రూ. 5,000-00 శ్రీ ఆర్.టి.వి. రామకృష్ణ గారు, కాకినాడ, వీరి పుట్టినరోజు సందర్భముగా
24. రూ. 5,000-00 శ్రీమతి వేగేశ్న సుబ్బలక్ష్మీ గారు, వడ్లవానిపాలెం (వయా) జిన్నూరు
వీరి తల్లిగారు కీ॥శే॥ వేగేశ్న బంగారమ్మ గారి జ్ఞాపకార్థము

## నిర్మాణములు నిమిత్తం విరాళములు

1. రూ. 2,50,000-00 శ్రీ సి.యస్. శాస్త్రి గారు, బిలాస్‌పూర్, కుటీరము నిర్మాణము నిమిత్తం

## గోశాల నిర్మాణము

1. రూ. 20,000-00 శ్రీ ఎ.బి. ప్రసాద్‌రావు గారు, పుట్టపర్తి (ఇన్‌కామ్‌టాక్స్ సెక్రటరీ, రిటైర్డ్)
శ్రీమతి ఆనెం మీనాక్షి గారు & శ్రీ ఆనెం భువనేశ్వర ప్రసాద్ గార్ల
ఆయురారోగ్యభాగ్యములు కోరుతూ
2. రూ. 7,000-00 శ్రీమతి పి. లక్ష్మి గారు, విశాఖపట్నం
3. రూ. 3,000-00 శ్రీమతి ఎమ్. సీతాదేవి గారు
4. రూ. 10,000-00 చి॥ నార్ని వేదశ్రీ గారు, D/o. నార్ని పవన్ కుమార్ గారు, హైదరాబాద్

## విద్యా ఖర్చులు - విద్యార్థుల సంక్షేమం

1. రూ. 10,000-00 డా॥ బి. యశాంత్ గారు, న్యూఢిల్లీ
2. రూ. 2,000-00 శ్రీమతి పి. శ్రీగౌరి గారు, హైదరాబాద్,
ఎలిమెంటరీ స్కూల్ ఉపాధ్యాయుని జీతం నిమిత్తం
3. రూ. 10,500-00 శ్రీమతి చెరుకూరి కాశీ అన్నపూర్ణమ్మ గారు, హైదరాబాద్
హాస్టల్ నందు ఫ్యాన్లు నిమిత్తం

## విరాళములు

1. రూ. 2,000-00 కుమారి గరికపర్తి లక్ష్మీ గారు, శ్రీ శాంతి ఆశ్రమం, దిగువ ప్రార్థనా
మందిరములో ఫ్యాన్లు వేయుటకు
2. రూ. 10,000-00 శ్రీ టి. వేదాంతం గారు, I.A.S., Retd., విశాఖపట్నం.
3. రూ. 2,111-00 శ్రీమతి కృష్ణవేణి గారు, తుని
4. రూ. 5,000-00 శ్రీ బి. చంద్రశేఖర్ గారు, బెంగుళూరు
5. రూ. 1,000-00 శ్రీ కోలా సత్యనారాయణమూర్తి గారు, శ్రీ శాంతి ఆశ్రమం, గురుపౌర్ణమి నిమిత్తం
6. రూ. 1,000-00 శ్రీ గణేష్ ఆచార్య గారు, శ్రీమతి రాజేశ్వరి ఆచారి గారు,
వినాయక చవితి ప్రసాదములు నిమిత్తం